


## రంగడ్ని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**నెల్లూరు ఆగస్టు 12 ప్రభాతవార్త-హరనాథపురం** జిల్లా కలెక్టర్ కేవీఎన్చక్రధర్‌బాబు దంపతులు శుక్రవారం నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆలయ కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దేవస్థానం చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ధర్మకర్తల మండలి సభ్యులు టీవీనరసింహాచార్యులు కలెక్టర్ దంపతులను ఆహ్వానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## డ్వామా పీడీగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్రావ్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త** జిల్లా నీటియాజమాన్యసంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరక్టర్‌గా నియమితులయిన వెంకట్రావ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డ్వామా పీడీగా పనిచేస్తున్న తిరుపతయ్య మాతృశాఖకు బదిలీకాగా బాపట్లలోని శిక్షణాకేంద్రంలో పనిచేస్తున్న వెంకట్రావ్ పదోన్నతిపై ఆ స్థానంలో నియమితులయ్యారు. 1999 గ్రూప్-1 బ్యాచ్‌కి చెందిన ఈయన జిల్లాలోని పొదలకూరు, నెల్లూరు, ఏఎస్‌పేట మండలాల్లో ఎంపీడీఓగా, ఎన్నికల సమయంలో శ్రీకాళహస్తి ఎంపీడీఓగా పనిచేశారు. అనంతరం డ్వామాలో ఏపీడీగా పనిచేసిన వెంకట్రావ్ ప్రస్తుతం బాపట్లలోని ఈటీసీలో పనిచేస్తూ పదోన్నతిపై డ్వామా పీడీగా నెల్లూరుజిల్లాకు వచ్చారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కేవీఎన్చక్రధర్‌బాబులను మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం డ్వామా పీడీగా పనిచేసిన ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉపాధిహామీపథకం పక్కాగా అమలయ్యేలా చూస్తామని..కూలీలకు పనులు కల్పించడంతోపాటు వారికి సకాలంలో నగదు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**ఏపీడీగా బాధ్యతలు స్వీకరించిన వసుంధర** అల్లూరు ఎంపీడీఓగా పనిచేస్తూ పదోన్నతిపై జిల్లా డ్వామాలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరక్టర్ (అకౌంట్స్)గా నియమితులయిన వసుంధర శుక్రవారం డ్వామా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



**కావలి రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త** విద్యార్థినులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసి అన్ని వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపైన వుందని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట ఎపి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం ఆర్డీవో తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాలని పరిశీలించారు. వసతులపై పాఠశాల ప్రిన్సిపాల్ నుంచి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఏ అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే కలెక్టర్‌కు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థినులు శ్రద్ధగా చదువుకొని కన్న తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దార్ కె.మాధవరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి




**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త** ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, దేశాభివృద్ధికి పాటుపడాలని కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి తెలిపారు. ఆజాదికా అమృత మహోత్సవ హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కావలి మున్సిపాల్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని పురవీధులలో నిర్వహించిన ఈ ర్యాలీ అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కమిషనర్ శివారెడ్డి జాతీయ జెండా గొప్పతనాన్ని చాటిచెప్పారు. కావలి జిల్లా పరిషత్ హైస్కూలు గ్రౌండ్‌లో సచివాలయ సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కావలి రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త** భార్యాభర్తల తగాదాలో కావలి వడ్డిపాళెంకు చెందిన భర్త షేక్ నాయబ్ (29) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కావలి వన్‌టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. కావలి వడ్డిపాళెంకు చెందిన షేక్ నాయబ్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. బైక్‌కు డ్యూ కట్టకుండా మద్యం సేవించి వస్తుండేవాడు. దీనిపై ముందు రోజు భార్య గౌసియాతో గొడవపడ్డాడు. ఇద్దరి మధ్య తగాదాలతో మనస్థాపం చెంది శుక్రవారం నాయబ్ పురుగు మందు సేవించి మృతి చెందాడు. మృతుడికి కుమార్తె వుంది. మృతదేహానికి కావలి ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. కావలి వన్‌టౌన్ ఎస్ఐ ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# త్వరలో నగరంలో జాతీయస్థాయి క్రీడాపోటీల నిర్వహణ




**నెలూ ల్లరు, ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య** జాతీయస్థాయి క్రీడాపోటీలను త్వరలో నెల్లూరు నగరంలో నిర్వహించేందుకు కృషిచేస్తానని,ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పూర్తిచేయ్యాలని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా, అంతర్జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో బాల బాలికలను జిల్లాస్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో కలెక్టర్ కెవిఎన్.చక్రదర్‌బాబు, నుడా చైర్మన్ ద్వారకానాద్, జెడ్పీ చైర్మన్ ఆనం ఆరుణమ్మ, కార్పొరేషన్ మేయర్ స్రవంతి, డిఎస్‌డిఓ చీఫ్‌కోచ్ యతిరాజ్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చాలా రోజుల అనంతరం క్రీడాకారుల కలిసి గడపటం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. రా ష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగే క్రీడాకారులను ప్రోత్సహించటంలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండటం అభినందనీయమన్నారు. నెల్లూరు నగరంలో జాతీయస్థాయి క్రీడాపోటీలను నిర్వహించేందుకు కృసిచేస్తామని, ఇందుకోసం కలెక్టర్, జెడ్పీ చైర్మన్ లు ప్రతిపాధలను పంపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు మాట్లాడుతు నేటి యాంత్రిక జీవితంలో అలసిన దేహాలకు క్రీడలు మనో ఉల్లాసాన్ని కలిగిసా_యన్నారు. ప్రతి రోజు క్రమం తప్పక వ్యాయామంతో శారీరక రుగ్మతులు దూరమౌతాయని పేర్కొన్నారు. అందరూ చిన్న తనంలోనే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కోరారు. జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతు మంత్రి కాకాణి ఆదేశాల మేరకు త్వరిత గతిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రధాని మెదీ పిలుపు మేరకు అందరూ వారి వారి ఇండ్లపై నేటినుండి 15వరకు జాతీయ జెండాను ఎగురవేసి 75 వసంతాల సంబరాల్లో బాగస్వాములు అవ్వాలన్నారు. మేయర్ స్రవంతి మాట్లాడుతు నగరంలో భారీ స్థాయిలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. జాతీయస్థాయి పోటీల నిర్వహణకు తమ తరపునుండి అన్నీ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి వారికి బహుమతులు అందజేశారు. తొలుత యువజన దినోత్సవాన్ని పుస్కరించుకుని మంత్రి, కలెక ్టర్‌లు వివేకనందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్‌లు, డిఎస్‌డిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలువాయమ్మకు శ్రావణ శుక్రవార పూజలు



**కలువాయి ఆగష్టు 12 ప్రభాతవార్త** గ్రామశక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ తల్లి అమ్మవారికి శ్రావణశుక్రవారం పురస్కరించుకొని విశేషపూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ముందుగా అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం, అనంతరం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయం నందు దిపోత్సవం నిర్వహించారు.సాయింత్రం ప్రతి శుక్రవారం సాయింత్రం నిర్వహించే ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఆలయం నందు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమాలకు ఉభయకర్తలుగా అద్దంకి నాగరాజు,నివేదిత దంపతులు ,అద్దంకి శివనాగు,మల్లేశ్వరీ కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## బాలలపై వేధింపులు అరికట్టేలా అవగాహన




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త** బాలలపై వేధింపులు అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు గురుకుల పాఠశాలల ప్రిన్స్‌పాళ్లను ఆదేశించారు. బాలలపై వేధింపులు అరికట్టాలన్న నినాదంతో ప్రచురించిన పోస్టర్లను శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనదని..బాలల సంరక్షణ అందరి బాధ్యతన్నారు. ఆపదలో వున్న బాలల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్న ఆయన బాలలపై జరుగుతున్న వేధింపులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అటువంటి సమాచారం తెల్పేందుకు మహిళా హెల్ప్‌లైన్ 181కిగానీ, చైల్డ్‌లైన్ 1098కిగానీ, పోలీసులకు 100కుగానీ ఫోన్ చేయాలన్నారు. బాలలపై వేధింపులు అరికట్టే విషయమై జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కాగా ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త హేమలత, గురుకుల పాఠశాలల ప్రిన్స్‌పాళ్లయిన భారతి, ఎస్తేరమ్మ, మహాలక్ష్మి, శైలజ, సుజాత, అనూరాధ, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా శ్రీవెంకటేశ్వర వైభవోత్సవ ఏర్పాట్లు



**నెల్లూరు ఆగస్టు 12 ప్రభాతవార్త** నెల్లూరులోని ఏసి స్టేడియంలో ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహించనున్న శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలకు ఏర్పాట్లు పక్కాగా పూర్తిచేయాలని తిరుమల-తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరబ్రహ్మం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరుకు వచ్చిన ఆయన ఏసీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వేదిక వద్ద ఎండకు, వానకు ఇబ్బంది లేకుండా ఏర్పాటుచేసిన జర్మన్‌షెడ్డు, నమూనా ఆలయం, సేవల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లు, ప్రసాదాల తయారీ పోటు, ప్రసాదాల కౌంటర్లు, పుస్తక విక్రయ కౌంటర్, టీటీడీ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్, గోపూజ ఏర్పాట్లు, ప్రాంగణంలో గ్యాలరీలు, ఎంట్రీ-ఎగ్జిట్ మార్గాలు, పిఏ సిస్టమ్, ఎల్ఈడీ స్క్రీన్‌లు, విద్యుత్ అలంకరణ, పుష్పాలంకరణ ఏర్పాట్లను జేఈఓ ఈ సందర్భంగా పరిశీలించారు. ఇక పార్కింగ్ ప్రదేశాలు, సూచికబోర్డులు, ప్రవేశమార్గాల వద్ద ఆర్చిలు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, ప్రథమచికిత్సా కేంద్రాలు, భద్రత కోసం సీసీ కెమెరాలు, కంట్రోల్‌రఊూమ్ ఏర్పాటుచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా స్వామివారి సేవలను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని, భక్తులకు సేవలందించేందుకు శ్రీవారి సేవకులను ఆహ్వానించాలన్నారు. మొత్తం మీద ఎటువంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలని వీరబ్రహ్మం సూచించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఓఎస్‌డీ చల్లా పెంచలరెడ్డి, సీఈ నాగేశ్వరరావు, ఈఈలు జగదీశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుమతి, మనోహర్, డీఈ రవిశంకర్‌రెడ్డి, పిఆర్వో డాక్టర్ రవి, సేల్స్‌వింగ్ ప్రత్యేకాధికారి రామరాజు, డిప్యూటీ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ ఆంజనేయరాజు తదితరులున్నారు.

## మాలకొండ హుండీ ఆదాయం రూ.99.5లక్షలు

**వలేటివారిపాలెం ఆగస్టు 12, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి ఆలయ హుండీల ద్వారా రూ.99,86,191ల మేర ఆదాయ సమకూరింది.ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుకృవారం సుమారు 30మంది ఆలయ సిబ్బంది ఈ హుండీలను లెక్కించారు. కందుకూరు జనార్ధనస్వామి దేవాలయాల ఈవో బైరాగి చౌదరి పర్యవేక్షించారు.భక్తులు తమ తమ కానుకలను,మొక్కుబడులును, పిడికిటి రూకలును, నిలువుదోపిడిలను స్వామివారికి సమర్పించు నిమిత్తం ఆలయ పరిధిలో నిర్వహకులు హుండీలను అందుబాటులో ఉంచారు.భక్తులు స్వామివారికి తమ తమ మొక్కుబడులును ఈ హుండీల ద్వారా సమర్పించారు.సుమారు 3నెలలకాలంలోని శనివారాలలో ఈ నగదుతోపాటు ఇతర దేశాల కరెన్సీని సైతం హుండీలలో స్వామివారికి బహుకరించారు. 0.452 గ్రాముల బంగారం, 2650గ్రాముల వెండి, 1115అమెరికా డాలర్స్, 3రష్యా డాలర్లు, నేపాల్ కరెన్సీ 30, కువైట్ కరెన్సీ 0.5దినార్ మలేషియా రింగ్‌ట్ -1,ఇంగ్లాండు పౌండ్సు -15,యూఏఈ కరెన్సీ -410,అమెరికా డాలర్స్ -171,సింగపూర్ డాలర్స్-100చొప్పున భక్తులు స్వామి వారికి సమర్పించినట్లు కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

# వరాల రొట్టె కోసం.. తరలివస్తోన్న భక్తజనం

**నెల్లూరుటౌన్,ఆగస్టు 12 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో జరుగుతున్న ఈనెల 9వ తేది ప్రారంభమైన బారాషాహీద్ స్వర్ణాల చెరువు రొట్టెల పండుగ శుక్రవారానికి 4వ రోజుకి చేరుకుంది.కరోనా వైరస్ విరామం అనంతరం తిరిగి రొట్టెల పండుగ అధికారికంగా జరుపుతుండటంతో సుదూర ప్రాంతల భక్తుల రొట్టెలు మార్చుకునేందుకు తరలివస్తున్నారు.శుక్రవారం స్వర్ణాల చెరువులో మొక్కులు తీర్చుకునేందుకు రొట్టెలు పరస్పరం మార్చుకోవడం జరిగింది.ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 9గంటలకు దర్గాలో మతపెద్దలు భక్తులకు తహనీల్ ఫాతెహా అనంతరం గంధ ప్రసాదాలను పంపిణీ చేశారు.దీంతో దాదావు గంధమహోత్సవం విజయవంతం పూర్తయ్యింది.అయితే రొట్టెలు మార్పిడి కార్యక్రమ ం శనివారంనాడు అధికారికంగా కొనసాగి పండుగ ముగింపు జరుగుతోంది.పోలీసు అధికారులు గురువారం రాత్రి వరకు పొదలకూరురోడ్డు వద్ద ఏర్పాటు చేసిన రాకపోకల బారికేడ్లను పూర్తిగా తొలగించి రాకపోకలు యధాతధంగా ఈమార్గం గుండా సాగాయి.భక్తులు ఓ మోస్తారు ఉండటంతో ఈవాహానాల రాకపోకలతో భక్తులకు కొంత ఇబ్బందిగా మారింది.ఇందులో భాగంగా మాజీ మంత్రి నెల్లూరునగర శాసన సభ్యులు పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ వైయస్.జగన్‌మోహాన్‌రెడ్డి రెండో పర్యాయం 2024లో తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ రొట్టెలు వదిలారు.ఈకార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి,తెలుగుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహాన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం బారాషాహీద్ దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం స్వర్ణాల చెరువులోకి దిగి నారా చంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రి కావాలని రొట్టెలను వదిలారు.ఆయన తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు,మాజీ షేక్.అబ్దుల్ అజీజ్,పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.











## ఎమ్మెల్యే రాకతో ఉలవపాడు వీధులన్నీ పరిశుభ్రం

**ఉలవపాడురూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త** చెత్తా చెదారం తిష్టవేసి మురికి కూపాలను తలపించే ఉలవ పాడు ఇప్పుడు వీధులన్నీ పరిశుభ్రం అవుతున్నాయి. హడావుడిగా పంచాయతీ సిబ్బంది వచ్చి వీధులన్నీ శుభ్రం చేస్తున్న తీరును చూసి ఆశ్చర్యపోతున్నారు. పంచాయతీ సబ్బందికి వీధుల పరిశుభ్రతపై ఎందుకంత శ్రద్ధ కనపరుస్తున్నారు అంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా చేపట్టింది. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివ రించేందుకు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆ నియోజకవర్గంలో గడపగడపకు తిరిగి వివరించాలని ఆదేశించడంతో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరూ ప్రజల వద్దకు పాలనలాగా గడపగడపకు వెళ్తున్నారు. ఆ సమ యంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశిస్తున్నారు. ప్రజలకు తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరి స్తున్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రతి రోజు ఏదో ఒక మండలానికి వెళ్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించారు. మానుగుంట మహీధర్ రెడ్డి వృద్ధాప్యం సైతం లెక్కచేయకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నవ యువకుడుగా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఉలవపాడు గ్రామంలో మానుగుంట మహీధర్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఏ ప్రాంతానికి అయితే వస్తారో పం చాయతీ సిబ్బంది ముందుగా ఆ ప్రాంతానికి వెళ్లి వీధులన్నీ శుభ్రం చేస్తున్నారు. కొత్తూరులోని కష్టపడి విగ్ర హం దగ్గర ఏ నాడు పరిశుభ్రం చేయని పంచాయతీ సిబ్బంది ఎమ్మెల్యేవస్తున్నారని ఆ ప్రాంతాన్ని తెల్లవారే సరికి పరిశుభ్రం చేశారు. అదే విధంగా వడ్డెరపాలెం వీధులన్నీ పంచాయతీ సిబ్బంది హఠాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చ మురికి కూపాలుగా ఉండే వీధులను అర్థాంతరంగా మార్చారు. పంచాయతీ సిబ్బంది హడావుడి చూసిన ప్రజలు ఎమ్మెల్యే ప్రతి రోజు మా వీధులకు వస్తే బాగుండు మా వీధులన్నీ బాగుంటాయని చర్చించు కుంటున్నారు. మహీధర్‌రెడ్డి రాకతో వీధులు శుభ్రతపై దృష్టి పెట్టిన పంచాయతీ సిబ్బంది భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించాలని, వర్షాలు కురిసి వైరల్ జ్వరాలు విజృంభించిన ప్రస్తుత కాలంలో ప్రజల ఆరో గ్యంపై దృష్టి పెట్టాలని, దోమల భారి నుండి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యుత్ శాఖ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**ఉలవపాడురూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట చేయాలని పని భద్రత కల్పించాలని ఐఎఫ్‌టీయు జిలా కార్యదర్శి ఆర్.మోహన్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా మేము అధికారంలోకి వస్తే అవుట్ సోర్సిం గ్, కాంట్రాక్టు అనే పదాలు కనపడవని, అర్హులైన వారు అందరిని పర్మినెంట్ చేస్తామని విద్యుత్ శాఖ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిపోయినా వారికి ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసి కార్పోరేట్ సంస్థలకు అప్పగించే విద్యుత్ సవరణ బిల్లు 2022కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆమోదం తెలియజేసింది. అందువల్ల విద్యుత్ శాఖలో పనిచేసి కార్మికులకు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండదు. పేదలకు(ఎస్సీ,ఎస్టీ) ఇప్పటి వరకు అందుతున్న సబ్సిడీ విద్యుత్ కూడా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆర్.మోహన్ డిమాండ్ చేశారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవం



**ఉలవపాడురూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త** ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా భారత స్వాతంత్ర్య 75వ సంవత్సరాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు చేత నిషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను శుక్రవారం నాడు జీవీఎస్ఎం జూనియర్ కళాశాల ఉలవపాడు నందు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దీనికి ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ జిలాని భాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి గురించి విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపక సిబ్బంది, పాల్గొన్నారు.

## భారత్‌ను విశ్వగురువుగా నిలుపుతున్న నరేంద్ర మోడీ




**కావలి, ఆగష్టు 12 ప్రభాతవార్త** ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కృషి ఎంతైనా ప్రశంసనీయమని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మినిస్ట్రీస్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కమిటీ సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ తెలిపారు. బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆజాదికా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. శత దినో త్సవం జరుపుకునే లోపు భారతదేశం ప్రపంచంలోనే అగ్రభాగాన నిలుస్తుందన్నారు. నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి భారతీయుడు ఆజాదికా అమృత మహోత్సవాలు నిర్వహించాలని కోరారు. స్వాతంత్ర సంగ్రా మంలో అశువులు బాసిన మహనీయుల త్యాగాలను మననం చేసుకుంటూ ఈ మహోత్సవాలు జరపా లన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రతి ఇం టిపై జాతీయ జెండాను ఎగురవేసేందుకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో బిజెపి నేత లు వింతా రంగారెడ్డి, పూనూరు మాధవిరెడ్డి, కేతిరెడ్డి విష్ణుతేజ, కుట్టుబోయిన మాధవరావు యాదవ్, మం దా కిరణ్‌కుమార్, బెల్లంకొండ మాల్యాద్రి, సి.వి.సి.సత్యం, లక్కరాజు భాస్కర్, కోడూరు మురళీకృష్ణ, ఆళ్ళ తిరుపతిరావు, మగ్రి శివప్రసాద్, మందా శ్రీనివాసులు, తూమాటి తిరుపతిస్వామి, కామినేని ఉదయలక్ష్మి, మనోజ్‌కుమార్, స్వప్న, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదిక ఆమృత్ మహోత్సవ్ వేడుకలు

**చేజర్ల, ఆగస్ట్ 12, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆజాదిక అమృత్ మహో త్సవ్ కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు . ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడం, స్వాతంత్ర యోధులను స్మరించుకోవడం జరుగు తోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విద్యార్థులకు బహుమతులను అందించేందుకు ఆటల పోటీలు నిర్వహించారు. బొగ్గులవారి కండ్రికవద్ద ఆజాదిక అమృతమహోత్సవం శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ వెంకటేశ్వర్లు, సిబ్బంది శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్ ,చేజర్ల పిహెచ్‌సిలో డాక్టర్ ప్రమీలారాజకుమారి, చిత్తలూరు పిహెచ్‌సిలో డాక్టర్ వెంకటాచలపతి , అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. శనివారం 2వ శనివారం అయినప్పటికీ పాఠశాలలకు సెలవు లేదన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు , సచివాలయాల్లోను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

**కలువాయి ఆగష్టు 12 ప్రభాతవార్త** దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అదే విధంగా ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవరుచుకోవాలని మండల విద్యాశాఖాధికారి జి సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక విశ్వం పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ జాతీయ జెండాను విద్యార్థులతో కలిసి గ్రామ పురవీదులలో ర్యాలీ నిర్వహించారు. బ్యాండు మేళాలతో జాతీయ జెండా, దేశంపై నినాదాలు చేస్తు చేసిన ర్యాలీ గ్రామస్తులను ఆకట్టుకుంది. అదే విధంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసి స్వాతంత్ర సమరయోదుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు జాతీయ జెండాను 13,14,15 తేదిలలోఎగుర వేయాలని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. ఎస్ఐ ఎన్ ప్రభాకర్, పాఠశాల నిర్వాహకులు ఎన్ ప్రసాద్, ఉపాధ్యాయులు పుల్లయ్య, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు హరనాధపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నెల్లూరు ఆగష్టు 12 ప్రభాతవార్త** నెల్లూరులోని హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు సంబంధిత అధికారి దామోదర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. హరనాధపురం 1, 2, 3 వీధులు, నారయణ ఇంజనీరింగ్ కాలేజీ పరిసర ప్రాంతాలు, సింహపురి హాస్పిటల్ పరిసరప్రాంతాలలో శనివారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్న ఆయన వినియోగదారులు సహకరించాలన్నారు.

## జువ్వలదిన్నెలో అజాదికా అమృత మహోత్సవం



**బిట్రగుంట, ఆగస్టు12, ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలోని అమరజీవి శ్రీపొట్టిశ్రీరా ములు నివసించిన ప్రాంతంలో ఆజాదికా అమృతమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వలదిన్నెలో శ్రీపొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహానికి, స్మారకభవనంలోని శ్రీపొట్టిశ్రీ రాములు విగ్రహానికి కావలి ఆర్.డి.ఒ శీనానయక్ జిల్లా పంచాయతీఅదికారి ఎం.ధనలక్ష్మి, బోగోలు జట్.పి.టి.సి మద్దెబోయిన కీర్తన తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆతదుపరిస్మారకభవనంలో జరిగిని కార్యక్రమంలో ఆర్.డి.ఒ శీనానాయక్, జిల్లా పం చాయతీ అధికారి ధనలక్ష్మిలు మాట్లాడుతూ దేశానికి స్వాంతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన నేప ద్యంలోస్వాతంత్ర్య సమరయోధుల్ని స్మరించుకొని వారి త్యాగాలను గుర్తుచేసుకోవడం శుభపరిణా మమన్నారు. ఈరాక్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి.అంకమ్మ, ఎం.పి.టి.సి ఎందోటి.సులో చన మ్మఎం.పి.డి.ఒ కార్యాలయ పరిపాలనాదికారి ఆర్.గోవిందరావు, పంచాయతీకార్యదర్శి ఎస్.కె అబ్దుల్ జహీర్, సచివాలయ సిబ్బంది, ఉపాద్యాయులు, గ్రామస్తులు విద్యార్తులు పాల్గొన్నారు.

## తూర్పు ఎర్రబల్లిలో ఆజాదికా అమృత్‌మహోత్సవ ర్యాలి




**కొండాపురం, ఆగస్టు12, ప్రభాతవార్త:** కొండాపురం మండలం తూర్పు ఎర్రబల్లిపంచాయతీలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాద్యాయ, విద్యార్దులు, వెల్ఫేర్‌అసిస్టెంట్లు అజాదికా అమృత్‌మహోత్సవర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని మోదీ ఆదేశానుసారం స్వాతంత్ర్యంవచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటిపై జండా రెపరెపలాడే విదంగా చూడాలన్నారు. ఆగస్టు 15వతేదీన దేశ ఔనత్యాన్ని చాటిచెప్పే విదంగా వుండాలన్నారు.

## ఆగివున్న లారీని డీకొన్న పాలవ్యాను



**వరికుంటపాడు, ఆగస్టు12, ప్రభాతవార్త:** వేగంగా వెళుతూ అదుపుతప్పి ఆగివున్న లారీని డీకొనడంతో పాలవ్యానులో వు న్న వెంకటేశ్వర్లు(22) మృతి చెందగా డ్రైవర్ సురేష్ స్వల్పం గా గాయపడిన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలమేరకు మదన పల్లెనుంచి సర్పీ పట్నంకు టమోటాలోడుతో వెళుతున్న లారీని డ్రైవర్ వరికుంటపాడు కోల్డ్‌స్టోరేజ్ సమీపంలో రోడ్‌ప్రక్కన నిలిపివున్నాడు. ఐతే పోరుమామిళ్ళనుంచి కనిగిరి వైపు పాల లోడుతో వెళుతున్న వ్యాన్ కోల్డ్‌స్టోరేజ్ సమీపంలోకి వచ్చేస రికి డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఒక్కసారిగా వ్యాను అదుపుతప్పి ఆగివున్న లారీని డీకొ న్నది. ఈసంఘటనలో మినీలారీ ముందుబాగం నుజ్జు నుజ్జు కావడంతో కడపజిల్లా బద్వేలుకు చెందిన క్లీనర్ వెంకటేశ్వర్లు మనీ లారీలో ఇరుక్కుపోయి మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సం ఘటనా స్తలానికి వెళ్ళి వివరాలు సేకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్నిఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం కుటుంభసభ్యులకు అప్పగించారు.

## ముగిసిన చేపల వేలంపాట



**వరికుంటపాడు, ఆగస్టు12, ప్రభాతవార్త:** మండలంలోని కాంచెరువులో ప్రస్తుత ఫసలీకి సంబందించి చేపలు పట్టేందుకు శుక్రవారం సర్పంచ్ మందలపు మల్లీశ్వరి ఆద్వర్యంలో అదికారులు చేపలవేలం పాట నిర్వహించారు. ప్రభుత్వ పాటగా 11వేల రూపాయలు ప్రారంభ దరతో ప్రారంబమై గట్టి పోటీల మద్య 76వేల రూపాయలకు అదే గ్రామానికి చెందిన ఇండ్ల నాగార్జునదక్కించుకున్నారు. ప్రశాంతంగా వేలంపాట ముగియడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఇ.ఒ.ఆర్.డి సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు చేరాలన్నదే సియం జగనన్న ధ్యేయం



**కావలి రూరల్, ఆగష్టు 12 ప్రభాతవార్త** సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆర్‌సిపాళెం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని గడపగడపకు వెళ్లి ఈ మూడు సంవత్సరాల జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలన పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు కూడా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మనకు ఇంత చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరలా ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎంతో ఉత్సాహంగా వున్నారన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో మౌలిక వసతులకు 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు, డ్రైన్లు తదితర మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపాళెం సర్పంచ్ పేముల రాజేంద్ర, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, ఎయంసి వైస్ చైర్మన్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు కారాగారంలో రక్షాబంధన్



**నెల్లూరుటౌన్, ఆగస్టు 12ప్రభాతవార్త** దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ ఆద్వర్యంలో శుక్రవారం నెల్లూరు లోని కేంద్రకారారంలో పౌండేషన్ ఛైర్మర్ బి.వి.రాజు ఆదేశాల మేరకు రాఖీ పండుగ నిర్వహించారు. ఈ సంధర్బంగా ఖైదీలకు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ చేశారు. పౌండేషన్ స్టేట్ సెక్రటరీ నీడిగుంట అరుణ మాట్లాడుతూ ఈసమాజం బాగుండాలంటే ప్రతీ ఖైదీ సోదరుడు క్షామాగుణం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భీమాతాటి సారిక ,కేంద్ర కారగార పర్యవేక్షణాధికారి కె.రాజేశ్వ రరా వు, అడిషనల్ సూపరింటెండెంట్ ఎమ్.మహేష్‌బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎ.బి.కాంతరాజ్, వైద్యా ధికారులు, జైలర్ వి.రమేష్, డిపూటీ జైలర్లు టి.దుర్యోదన, కిషోర్‌కుమా ర్, నరేష్‌కుమా ర్, వేణుగోపా ల్, గోవిం దరాజులు, జైలు టీచర్ విజయకుమార్, పౌండేషన్ సభ్యులు వాదనాల సరిత, అరవ ప్రమీల, పనబాక జయప్రద, ఆత్మకూరు చెన్నయ్య, జైలుఖైదీలు తదితరులు పాల్గోన్నారు.

## వాప్యారరంగంలో రాణించాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త** శ్రీవిశ్వకర్మ గోల్డ్ టెస్టింగ్., శ్రీవిశ్వకర్మ లేజర్ సాల్టింగ్ సెంటర్ ప్రారంభోత్సవం శుక్రవారం నెల్లూరుజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఖజానా వెంకటశేషయ్యఆచారి ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. ఈప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, నెల్లూరు నగర శాసన సభ్యులు డాక్టర్ పోలుబోయిన అనీల్‌కుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. బంగారు స్వచ్ఛత తెలిపై అత్యాధునికమైన టెక్నాలజీ నెల్లూరు అందుబాటులోకి రావడం ఆనందనీయమన్నారు. లేజర్ సాల్డింగ్ ద్వారా విరిగిన బంగారును అతికించే విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడం వల్ల బంగారు ప్రియులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరు రామకృష్ణ, 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్, తల్పగిరి రంగనాథ దేవస్థానం ఛైర్మన్ ఇలపాక శివకుమార్‌ఆచారి, ఆర్యవైశ్య పాన్‌బ్రోకర్స్ అండ్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అమర మోహనరావు, సంఘ కమిటీ పెద్దలు సదాశివయ్య ఆచారి, బుడమగుంట జానకిరామయ్య ఆచారి, పుత్తూరు జగ్గయ్య ఆచారి, పుత్తూరు సుధాకర్ ఆచారి, వేమూలూరు రఘురామయ్యఆచారి, తల్లం సురేష్‌ఆచారి, ఏలూరు బాబు ఆచారి, సభ్యులు పాల్గోన్నారు.

## పోలినేనిచెరువులో హర్‌గర్ తిరంగా ఉత్సవాలు



**వలేటివారిపాలెం ఆగస్టు 12, ప్రభాతవార్త** మండలంలోని పోలినేనిచెరువు గ్రామంలో సర పంచ్ యాళ్లసుబ్బ రాజ్యమ్మ ఆధ్వర్యంలో ఐటీసీ వారి సారధ్యంలో హర్‌గర్ తిరంగా ఆజాద్‌కా అమృత మహోత్సవాల సందర్భంగా రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ పిలులపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో కుంటకట్ట మీద జాతీయ జెండా ఆవి ష్కరించారు. సచివాలయ సిబ్బంది ఐటీసీ, ఎన్నార్‌జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాల పున:నిర్మాణానికి భారీ విరాళం



**కందుకూరు టౌన్, ఆగస్టు12, ప్రభాతవార్త** కందు కూరు పట్టణ నివాసి కల్లూరి వేణు కుటుంబ స భ్యులు మూడే దేవతా ఆలయాలకు 1లక్షా 50 వేల రూపాయలనగదును అందజేశారు. పట్ట ణం లోని గ్రామదేవత అంకమ్మతల్లి దేవస్థానం పున: నిర్మాణానికి 51,116లు, మహదేవపురం అంక మ్మతల్లి దేవాలయానికి 51,116 లు, పట్టణం లోని బంగారమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు 51,116లను అందజేయడం జరిగింది. ఆలావారి పాలెంకు చెందిన కీర్తి శేషులు కల్లూరి గురవ య్య, ఈశ్వరమ్మ గార్ల జ్ఞాపకార్ధం వారి కుమారు లు కల్లూరి వేణు, వెంక టేశ్వర్లు ఈ మొత్తాన్ని ఆయా ప్రాంత దేవాలయ సభ్యులకు అందజేశా రు. అంకమ్మ గుడి ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, సర్పంచ్ మాధవరా వుసమక్షంలో ఈ విరాళాలను అందజేయడం జరిగింది. వారిని కమిటీ సభ్యులతోపాటు పలువురు అభినందించారు.

## జాతీయ జెండాలతో విద్యార్థులు భారీ ప్రదర్శన




**కందుకూరు టౌన్, ఆగస్టు12, ప్రభాతవార్త** పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల విద్యారు ధ్ధులు జాతీయ జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆజాదీకాఅమృత్ మహోత్సవంలో భాగంగా విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థినీవిద్యార్థులు జాతీయ జెండాను చేతబూని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో పట్టణంలో ప్రదర్శన చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. చైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు, కరస్పాండెంట్‌బండి వెంకటేశ్వర్లు, బెజవాడ నరేంద్ర బాబు, బాల భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు హాజరైయ్యారు. కాగా ఓగూరులోని వైయస్సార్ ఉద్యానవన శాఖ కళాశాలలో కూడా ఆదాజికా అమృత్ మహోత్సవం నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే ప్రసన్నకు రాఖీకట్టిన చెల్లెమ్మలు



కొడవలూరు ఆగష్టు 12 ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొడవలూరు మండలం, రామన్నపాలెం గ్రామ పంచాయితీ నందు నాయకులు, కార్యకర్తతో కలసి రామన్న పాలెం గ్రామ పంచాయితీ నందు కొత్తూ రులోని గడప - గడప వై.ఎస్. ఆర్ మన ప్రభుత్వం అనే కార్యక్రమమును పర్యాటన చేస్తున్న సందర్భంలో కోవూరు నియోజకవర్గం లోని అక్క చెల్లెమ్మలు రాఖీ పూర్ణిమ సందర్భంగా రాఖీ కట్టినారు. ఈ సంర్భంగా ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి వారి సుఖసంతోషాలతో, ఆయురార్యోగాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎంపిపి తుమ్మలపెంట పార్వతి, జెడ్‌పిటీసి శ్రీలత గండలవరం లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చాగణంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం

**సైదాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగణం రైతు భరోసా కేంద్రంలో ఏఎబీ చైర్మన్ గుంటమడుగు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి, ఏఎబీ చైర్మన్ గుంట మడుగు శ్రీనివాసరాజులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకో వాలన్నారు. ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ-పంట నమోదు చేసుకోవడం వలన ప్రతి రైతు లబ్ది పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, సభ్యులు డి.వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్బరాజు, శ్రీనివాసయాదవ్, వ్యవసాయ సహాయకులు సాయిప్రతాప్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అజాది కా అమృత్ ర్యాలీ




**బుచ్చి ఆగష్టు 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని హౌస్‌తోట ఎంపిపి స్కూల్ విద్యార్థులు అజాది కా అమృత్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు షకిలాభాను ఆద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ పాల్గో న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. స్వాతం త్ర్యం కోసం పోరాడిని మహానీయులందర్ని మననం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హౌస్‌తోటలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణా, విద్యార్డులు పాల్గోన్నారు.

## రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ బావుటా ఎగురవేస్తాం




**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ బావుటాను ఎగురవేయాలని జిల్లా అధ్యక్షులు మనుక్రాంతిరెడ్డి, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్‌లు తెలిపారు. శుక్రవారం అళహరి అధ్యక్షతన కావలి పట్టణ జనసేన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం కావలి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పొబ్బా సాయి ప్రతిపాదించిన కమిటీ సభ్యుల జాబితాను ఏకగ్రీవంగాఆమోదించారు. కమిటీ సభ్యుల పేరుపేరున పలుకరించి అభినందించారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి రుషికేష్, శరత్,నయీమ్, తదితరులు మాట్లాడారు. కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్,మస్తాన్, ప్రవీణ్, తాసిక్,రూరల్ అధ్యక్షులు వెంకయ్య, నాగార్జున, రవి,వెంకట్రాది, మ ధుసూదన్, భవానీ, చంద్రశేఖర్, అద్దంకి హరి, కృష్ణయ్య, రాంబాబు, రవికుమార్, అమృ త్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు విందు భోజనం



**బుచ్చి ఆగష్టు 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాలెంలోని రేబాల గ్రామంలో ని ఆశ్రిత వృద్దాశ్రమంలో వృద్దులకు క్రీమ్ స్వచ్చంద సంస్థ ఆద్వర్యంలో విందు బోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీమ్ సంస్థ నిర్వాహకులు తడసిన ఇజ్రాయిల్ మాట్లాడుతు 56 వ జన్మదినోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. క్రీమ్ స్వచ ందసంస్థ పేద ప్రజలకోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వృద్దాశ్రమ నిర్వాహకులు శేషాద్రి ,వృద్దులు ఉన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో ఆజాదికా అమృత మహోత్సవ కార్యక్రమం




**అల్లూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త** దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆజాదికా అమృత మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి అల్లూరు మండల కార్యాలయ ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్రబాబుకి 3 వేల జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతావని 75 వసంతాలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంట జాతీయ జెండాలను ఎగురవేసి దేశ భక్తిని చాటాలన్నారు. అల్లూరు మండల కార్యాలయం వారు జాతీయ జెండాలను అందించాలని కోరగా డిఎస్ ఆర్ ట్రస్ట్, ఉషా కంపెనీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్రబాబుకి,పురిణి, ఇందుపూరు పంచాయతీలకు 3 వేల జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 13, 14,15 తేదిలలో ప్రతి ఇంటి మీద జాతీయ జెండాలు ఎగరవేసిన తర్వాత వాటిని భద్రపర్చాలని తెలిపారు. అనంతరం దేవిరెడ్డి శారద ప్రైమరీ స్కూలు విద్యార్థులు ఎంపిడివో కార్యాలయం నుండి జాతీయ జెండాలు చేతబూని పేటసత్రం వరకు ర్యాలీ నిర్వహించి భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరధరామిరెడ్డి, డాక్టర్ జెట్టి రమేష్, ట్రస్ట్ సిఇవో దేవన్‌కుమార్, అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్‌చార్జ్ రామచంద్రయ్య, పురిణి పంచాయతీ సెక్రటరీ, డిఎస్ఆర్ ట్రస్ట్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరులోని శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దే సందర్భంగా గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాధన్ జయంతి కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పదవీ విరమణ చేసిన లైబ్రేరియన్ జీడీ శంకరయ్యను కోవూరు గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు , విద్యార్థులు, పాఠకులు ఉన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో జెండాపండుగ

**వింజమూరు, ఆగస్ట్12, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభతరుణంలో ఆజాదిక అమృత్‌మహోత్సవ్ వేడుకల్లో భాగంగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 13,14,15 తేదీల్లో పార్టీ ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్‌మహోత్సవ్ కార్యక్రమాలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిర్వహించాలని టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మూడురోజులపాటు ప్రతి టిడిపి కార్యకర్త ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి దేశంపై బాధ్యతను , దేశభక్తిని చాటుకోవాలన్నారు.

## పోలంరెడ్డికి రాఖీలు కట్టిన తెలుగు చెల్లమ్మలు



**కొడవలూరు ఆగష్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తిరిగి రావడానికి, కోవూరు నియోజకవర్గంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని శాసనసభ్యులుగా గెలిపించడం కోసం అండాగా ఉంటాం అని రాఖీ పూర్ణిమ సందర్భంగా రాఖీలు కట్టిన తెలుగు చెల్లమ్మలు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని పి.ఎస్.ఆర్ కాళ్యాణ మండపం నందు కోవూరు మండలం సం బంధించిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో, క్లస్టర్ ఇన్‌చార్జీలు,యూనిట్ ఇన్‌చార్జీలతో, బూత్ కన్వీనర్లతో, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల క్రిష్ణ చైతన్య సారధ్యంలో శుక్రవారం పార్టీ సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో కోవూరు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్ధేశాలు సూచించారు. అనంతరం రాఖీ పూర్ణిమ సందర్భంగా వచ్చిన కోవూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ తెలుగు చెల్లమ్మలు రేత పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి రాఖీలు కట్టించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటు, మమ్మలి గెలపించేందుకు కృషిచేస్తూ, అండలగా ఉన్న సోదమనులకు రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తులతూగాలని కోరారు. ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్న అమానుష దాడులు అరికట్టేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు పనిచేస్తుందని, ప్రతి ఆడపడుచును కాపాడుకునేందుకు సిద్దంగా ఉంటామని తెలిపారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్టాడుతూ మహిళలకు ఎటువంటి కష్టం వచ్చినా! తెలుగుదేశం పార్టీ తరఫనా నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటామని మహిళలకు హామీ ఇచ్చారు. వారందరు సఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు మల్లారెడ్డి, జెట్టి రాజ్‌గోపాల్‌రెడ్డి, బాలా రవి, ఎపి టీసి యద్దలపూడి నాగరాజు, ముసలి సుధాకర్, కొడవలూరు మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, గుడాలమ్మపాలెం సర్పంచ్ కోటంరెడ్డి దివ్య, బుచ్చిరెడ్డిపాళెం మాజి సర్పంచ్ స్నేహలత, పార్లపల్లి స్వాతి తదితరులు పాల్గోన్నారు.

## రామనాధమ్మ ఎడ్యుకేషనల్ చారిటీ సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన పచ్చిపాల రామనాధమ్మ ఎడ్యుకేషనల్ చారిటీ సంస్థ పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి ఇతరులకు స్ఫూర్తిదాయకమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని జిల్లా బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 500 మార్కులు నుంచి 560 మార్కులు సాధించిన 16మంది విద్యార్థులకు ట్రస్టు, దాతల సహకారంతో 2 లక్షల మేర పారితోషక నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలను ట్రస్టు దత్తత తీసుకుని పాఠశాల రూపురేఖలు మార్చేల ప్రణాళికలు తయారు చేయడం పట్ల చైర్మన్ రాధాకృష్ణారెడ్డిని, కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డిను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇప్పటికే నాడు-నేడు పథకంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చివేశారన్నారు. ట్రస్టు చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించేదివగా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఈ సందర్భంగా ఆయన విఆ్యర్థులకు పిలుపునిచ్చారు. తాము సామాన్య రైతు కుటుంబంబలో జన్మించామని, తమ తల్లిదండ్రులు ఇచ్చిన స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగామన్నారు. ఇప్పటికే పచ్చిపాల శంకర్‌రెడ్డి సాయి సేవా ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను దశాబ్దకాలంగా చేపడుతూనే ఉన్నామన్నారు. విద్యార్థులు కూడా పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. తహసీల్దార్ పద్మజ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని, అటువంటి ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తాను తహసీల్దార్ కాకమునుపు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దగలిదే శక్తి ఒక్క ఉపాధ్యాయులకే ఉందన్నారు. ఎంపీపీ టి. పార్వతి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుబడితే సాధించలేనిది ఏదీ లేదని రానున్న విద్యాసంవత్సరంలో ప్రతి విద్యార్థి 500 పైగా మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలకు తమవంతుగా 30 వేల రూపాయలను క్రమం తప్పకుండా అందజేస్తున్నానని విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రామనాధమ్మ చారిటీ ట్రస్టు ద్వారా ఈ పాఠశాల రూపురేఖలు మారనున్నాయని విద్యార్థినుల కరతాళనల మధ్య పేర్కొన్నారు. ప్రటస్టు సుమారు కోటి రూపాయల పైగా ఈ పాఠశాల అభివృద్ధికి వెచ్చించేలా ప్రణాళికలు రూపొందించడం పట్ల చైర్మన్‌ను కార్యదర్శిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు ఒక్కొక్కరికి 50 వేల నగదుతో పాటు ప్రశంసా పత్రం, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాదరెడ్డి, ఈవోపీఆర్డీ కల్పన, ఎంఈవో రహీమ్, అత్తిపల్లి అనూప్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి




**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులను సంబంధిత గ్రామ పరిపాలన అధికారి వద్ద తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులు సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులను వాడుకోవాలని సూచించారు. అధిక మోతాదులో ఎరువులు వాడడం వలన మిత్రపురుగులు కూడా నిశిస్తాయన్నారు. సాగు ఖర్చులు కూడా తగ్గించుకుని భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు పురుగుమందులు వాడుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. యంత్ర సేవా పథకంలో లబ్ది పొందని గ్రూపులు తప్పకుండా ట్రాక్టర్లు, వరికోత మిషన్లు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై తీసుకునేందుకు సంసిద్ధులు కావాలని తెలియజేశారు. సలహా మండలి సభ్యులు కె. అశోక్, పొన్నవోలు సుదీర్‌రెడ్డిలు మాట్లాడుతూ పంట కాలువలు గుర్రపు డెక్కతో నిండిపోయి ఉన్నాయని, వాటిని తొలగించి పూడిక తీయించాలని ఈ సందర్భంగా వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వీఏఏ చైతన్య, మత్స్యశాఖ సహాయకులు రాజేశ్వరి, రైతులు ఉన్నారు.

## పల్లిపాడు ఆశ్రమచరిత్ర పుస్తకావిష్కరణ

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పురస్కరించుకొని పల్లిపాడులోని గాంధీ ఆశ్రమంపై ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు ఈతకోట సుబ్బారావు రచించిన పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ చరిత్ర ను జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈతకోట సుబ్బారావును అభినందించిన కలెక్టర్ ఆశ్రమచరిత్ర అంతా ఒకేచోట లభ్యమయ్యేలా పుస్తకంగా ప్రచురించడంతోపాటు విలువైన అలనాటి ఫోటోలను కూడా ముద్రించడం అభినందనీయమన్నారు. పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమ చరిత్ర పుస్తకం భావితరానికి, యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్న కలెక్టర్ ఆశ్రమ పురోగతికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ఈతకోట సుబ్బారావుతోపాటు రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పల్లిపాడు గాంధీ ఆశ్రమం కన్వీనర్ గణేశం సుమంత్‌రెడ్డి, కో-కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు



**వింజమూరు, ఆగస్ట్12, ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో హర్‌ఘర్‌తిరంగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ స్వరూపరాణి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదిక అమృత్‌మహోత్సవం సందర్భంగా విద్యార్థి దశనుండే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు స్వతంత్ర సమరయోధుల జీవిత పోరాటాలు, స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించామన్నారు. భారతదేశ ఆచార సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆమె తెలిపారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని , పతాక రూపశిల్పి పింగళివెంకయ్యను గుర్తు చేసుకుంటూ స్వతంత్ర ఉద్యమం గురించి తెలుసుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, పిడి ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పిఇటి మాచర్ల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆజాదీకా అమ్రిత్ మహోత్సవ్ పై అవగాహన సదస్సు



**నెల్లూరు, ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక వేదాయపాళెం లోని ఎల్ఎల్ఎఫ్ పాఠశాల నందు విద్యార్థులకు మహిళా పోలీస్ షాహీనా ఆధ్వర్యంలో శుక్రవారం ఆజాదీకా అమ్రిత్ మహోత్సవ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకులు షాహీనా, సాయిచైతన్యలు మాట్లాడుతు నేటి నుండి ఈనెల 15 వరకు దేశప్రజలు అందరూ వారి ఇండ్లపై జాతీయ జెండాను ఆవిష్క రించాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో వారి ప్రొఫైల్ పిక్స్‌ను ఇండియా జెండాను ఉంచి ఐక్యతను చాటాలన్నారు. జాతీయజెండాకు ఆగస్టు 2 వ తేదీతో అవినాభవ సంబందం ఉందన్నారు. అలాగే జాతీయ జెండా తయారు చేయటంలో పింగళితోపాటూ విప్లవ కారిణి మేడం కామాను కూడా ప్రముఖ పాత్ర పోషించిందని వివరించారు. జెండా పండుగలను అందరూ భక్తి శ్రద్దలతో జరుపుకున్నపుడే స్వాతంత్ర సమర యోదులకు సరైన నివాళులు అర్పించిన వారము అవుతామని పేర్కొన్నారు. స్వతంత్రంతో ముడిపడి ఉన్న రైల్వేస్టేషన్స్‌ను విద్యార్థులు సందర్శించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. సమరయోదుల ఆశయ సాధనకు యువత కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎల్ఎఫ్ ఉపాధ్యాయులు పవన్, మాధవి, నిరజ,ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిలిపివేత

**నెల్లూరు ఆగస్టు 12, ప్రభాతవార్త-వైద్యం** కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో స్పెషలిస్టు డాక్టర్స్ ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి ఈ ఇంటర్వ్యూలు ఈనెల 10వ తారీఖు నుంచి 17వ తారీఖు వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు.

## ఉద్యమబాట పట్టనున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు

**నెల్లూరు ఆగస్టు 12, ప్రభాతవార్త-వైద్యం** నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమకు ప్రభుత్వం మినిమం టైం స్కేలు 2022 జనవరి పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 11వ పిఆర్‌సి మేరకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగు ఉద్యోగులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉద్యమబాట పట్టనున్నారు. ఎపి ఎన్‌హెచ్ఎం జేఏసి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి, జిల్లా పరిపాలన అధికారికి, డిసిహెచ్ఎస్, డిటిసిఒ, జీజీహెచ్ సూపరింటెండెంట్ అధికారులకు ఉద్యోగులు సమ్మె నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఈనెల 22వ తారీఖున ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి మంగళగిరిలోని ఏపిఐసి కమిషనరు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాని పక్షంలో ఈనెల 29వ తేదీ అనంతరం ఏ క్షణం నుండైనా తమ విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టనున్నట్లు ఉద్యోగులు ప్రకటించారు. గడచిన 8నెలల నుండి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందచేసినప్పటికీ ఫలితం శూన్యమన్నారు. మంగళగిరి ఏపిఐఐసి వైద్యారోగ్యశాఖ కమిషనరు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి జిల్లా నుండి ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎన్‌హెచ్ఎం జేఏసి రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్.ఖాజామస్తాన్, ఎన్‌టిఇపి అధ్యక్షుడు కె.నరసింహులు, కార్యదర్శి ఎ.శివప్రసాద్, ఎన్‌టిఇపి ఉద్యోగులు, స్టాఫ్ నర్స్, సెకండ్ ఏఎన్ఎంలు, డీఎంహెచ్ఓ కార్యాలయంలోని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరేడులో వివాహానికి హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు



**ఉలవపాడు రూరల్, ఆగష్టు 12, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలోని కేరేడు గ్రామానికి చెందిన మెట్టా శ్రీనివాసరెడ్డి, సునీత కుమారుడు అచ్యుత్‌కుమార్‌రెడ్డి, రేష్మిత వివాహానికి కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి గ్రామ టీడీపీ అధ్యక్షులు కన్నా ప్రసాదు, స్థానిక నాయకులు బంగారురెడ్డి, పెల్లేటి హరిబాబు, పోలుబోయిన శ్రీను, కొల్లి వెంకట రమణ, మద్దెల శ్రీధర్, మల్లవరపు వెంకటేశ్వర్లు, రేగలగడ్డ శ్రీనివాసులు, కోటేశ్వరరావు, లక్ష్మయ్య, కొత్తపల్లి శ్రీనివాసులు, మక్కే బుజ్జయ్య, మల్లవరపు శ్రీనివాసులు, కందుకూరి శ్రీనివాసులు, కరేడు చిన్నయ్య, కేశవరపు శ్రీనివాసులురెడ్డి తదితరులు హాజరయ్యారు.

## రాఖీ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

**కందుకూరు టౌన్, ఆగస్టు12, ప్రభాతవార్త** రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు నేతలు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. నేతలకు ఆయా పార్టీలకు చెందిన మహిళలు రక్షాబంధన్ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కార్యాలయంలో ఆయనను పలువురు మహిళలు కలిసి రాఖీ కట్టారు. ఆయన వారికి శుభాకాంక్షలుతెలిపారు. వైసీపి నేతలు రఫీ,వసంతరావు,పెంచల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి,దాసరి మాల్యాద్రి,కిషోర్,గంగిరెడ్డి,సర్పంచ్‌లు మాధవరావు,బ్రహ్మయ్యలు ఉన్నారు. కాగా శుక్రవారం టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయంలోరాఖీ పౌర్ణమి వేడుకలు జరిపారు. పలువురు మహిళలు ఆయనను కలిసి ఆయనకు రాఖీ కట్టారు. అలాగే ఆ పార్టీనేతలు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం,పోతల రామారావు,ఇంటూరి రాజేష్,దామా మల్లేశ్వరరావు, మోషె,బెజవాడ ప్రసాద్,రఫీ,సలాం తదితరులు రాఖీ శుభాకంక్షలు తెలియజేశారు.

## ఎంపీ మాధవ్‌పై తప్పుడు ప్రచారం

**కందుకూరు టౌన్, ఆగస్టు12, ప్రభాతవార్త** హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవపై టిడిపి నేతలు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని వైసీపి నేతలు అన్నారు. శుక్రవారం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పలువురు మాట్లాడుతూ సోషల్ మీడియా,టిడిపి నేతలు ఎంపీ మాధవపై తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మధవపై జరుగిన కుట్రలో భాగంగా ఇలా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దాసరి మాల్యాద్రి,ముప్ప వరపు కిషోర్,శ్రీధర్,గ్యారా మనోహర్ పలువురు నేతలు మాట్లాడారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ యజ్ఞం



**సంగం ఆగష్టు 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీరాజరాజేశ్వరీదేవి సమేత శ్రీకాశీ విశ్వేశ్వరస్వామివారి సన్నిధిలో శ్రావణశుక్రవారం పురస్కరించుకొని స్వామి,అమ్మవార్లకు రాజరాజేశ్వరానందస్వామిదిపోత్సవంనిర్వహించారు. అనంతరం సుమంగళిపూజ, అమ్మవారికి గాజులతో ప్రత్యేకాలంకారం చేశారు.ఆధ్యాత్మి గురువులను సన్మానించారు.మద్యహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి భక్తు లకు ఉపన్యశించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని స్వామి వారిని దర్శించుకొని పరవశించారు.

## గడపగడపకు మన ప్రభుత్వంకి విశేషస్పందన



**సంగం ఆగష్టు 12 ప్రభాతవార్త** సంగం మండలం పెరమన గ్రామంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గడగడపకుమన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గడపగడపకుమన ప్రభుత్వం కార్య క్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు.సంక్షేమపథకాలు గురించి ఆయన ప్రజల్ని ప్రశ్నించారు.జగనన్న సంక్షేమపథకాలు వచ్చాయాలేదా అని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను విన్న ఆయన వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడగడపకు సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.కుల,మత ,పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులందరికి ఆయన సంక్షేమ పదకాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అమలు కాని వారు తమ దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు తెచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. శుక్రవారం ఆయన పెరమన సచివాలయంలో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రతి సమస్యను ఆయన ఓపికగా విని పలు సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎంపిపి కంఠాబత్తిన రఘునాదరెడ్డి, ఎంపిడిఓ సుజాత, వైసిపి నాయకులు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, హౌసింగ్ ఏఇ కరిముల్లా, పలుశాఖల అధికారులు ,వాలింటర్లు,సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు

## జొన్నవాడ శ్రీవార్ల అన్నదానానికి 50 వేలు విరాళం



**బుచ్చి ఆగష్టు 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాల గ్రామానికి చెందిన పోతిరెడ్డి శంకుతలమ్మ వారి కుటుంబసభ్యులు శ్రీవార్ల నిత్య అన్నదానానికి 50 వేల విరాళం ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లుకి,పాలక మండలి సభ్యుల సమక్షంలో అందజే శారు.అలాగే 40 వేల రూపాయాలు విరాళాన్ని దేవస్దానం కార్యాలయంలో అందజేసినట్లు పేర్కొ న్నా రు.దివంగత కొడవలూరు రాగమ్మ జ్ఞాపకార్థం మనుమరాలు అమెరికాకు చెందిన స్వర్ణలత అన్నదానంనకు 50 వేల 116 రూపాయాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్బంగా దేవస్దాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,దేవస్దాన కమీషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, ముంగరశివకుమార్,గుంటూరు కామేశ్వరీ, దాతలకు ప్రత్యేకంగా దర్శనం చేయించారు. దాతలను శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## కౌన్సిలర్ షకిలాబేగం ను పరామర్శించిన ఎమ్మెల్యే



**బుచ్చి ఆగష్టు 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కౌన్సిలర్ షకిలాబేగంను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,వవ్వేరు బ్యాంకు చైర్మన్‌సూరా శ్రీనివాసులురెడ్డి, నగరవైస్ చైర్మన్ షేక్‌షాహుల్ ఆమెను పరామర్శించారు.షకిలాబేగం ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకొని ఆమె ఇంటికి వచ్చిఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులున్నారు.

## రాష్ట్ర చరిత్రలోనే సచివాలయ వ్యవస్థ మైలురాయి



**ముత్తుకూరు,ఆగష్టు12,ప్రభాతవార్తః** ఆంధ్రరాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి జగనమోహనరెడ్డి ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్త మైలురాయి లాంటిదని వ్యవసాయశాఖా మంత్రి కాకాని గోవర్దనరెడ్డి న అన్నారు.శుక్రవారం మండలంలోని దొరువులపాళెం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.దువ్వూరు బ్రదర్స్ ఆద్వర్యంలో పెద్దఎత్తున మహిళలు,గ్రామస్తులు పెద్దఎత్తున అపూర్వ స్వాగతం పలికారు.కాకాని గోవర్దనరెడ్డి చేతులు మీదుగా 40లక్షల వ్యయంతో నిర్మించివున్న సచివాలయ భవనాన్ని అలాగే 21.80లక్షలతో రైతుబరోసా కేంద్రాన్ని,17.50లక్షలతో వై.ఎస్.ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాన్ని ప్రారంబించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పదకాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్త తీసుకురావడంవల్ల ఆయా గ్రామాలలోనే సచివాలయాలు ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించేదిశగా ఒక నూతన కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు.ఆయా గ్రామాలలో ప్రజాసమస్యలు వుంటే వెంటనే సచివాలయంలోని అదికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విదంగా ఈవ్యవస్తను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు తమ ఇంట్లో ఒక బిడ్డగా ఆదరిస్తున్నారని ఇది నాపూర్వజన్మ సుకృతమన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఏకష్టం వచ్చినా నేనున్నానంటూబరోసాయిచ్చారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా.విష్ణువర్దనరెడ్డి,సీనియర్‌నాయకులు దువ్వూరు.విశ్వమోహనరెడ్డి,నిరంజన్‌రెడి,తేజారెడ్డి,ఎం.పి.పి గండవరపు సుగుణ,సర్పంచ్‌సునందనమ్మ,అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

**కోవూరు, ఆగష్టు 12 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రా మ దేవత నాగవరపమ్మ శ్రావణ శుక్రవారం సందర్బంగా లక్ష 28 వేల చిట్టి గాజులతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా ఆలయన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య అమ్మవారికి ప్రాత:కాలమునే ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ కార క్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చరిత్రను సృష్టిస్తున్న జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి, రాష్ట్రని ముందుకు నడిపిస్తూ చరత్ర సృష్టిస్తున్న ఒకేఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గడప - గడప వై.ఎస్. ఆర్ మన ప్రభుత్వం అనే కార్యక్రమమును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొడవలూరు మండలం, రామన్నపాలెం గ్రామ పంచాయితీ నందు నాయకులు, కార్యకర్తతో కలసి రామన్న పాలెం గ్రామ పంచాయితీ నందు కొత్తూరులోని గిరిజన కాలనీ, హరిజన కాలనీలలోని ప్రతి ఇంటింటకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి వారికి లబ్ధి చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలోనే ప్రీ ప్రైమరీ పాఠశాల భవనం, సిసిరోడ్ నిర్మాణం శిలాఫలంకాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ శాసన సమావేశంలో ప్రతి ఎమ్మెల్యేకు 2కోట్లుఇచ్చారని తెలిపారు. అందులో భాగంగా గుండాలమ్మ పాలెంలోని నీలగిరి సంగంలో సైడ్ డ్రైన్స్ కొరకు రూ.4లక్షలు, దామేగుంటలో సైడ్‌డ్రైన్స్ కొరకు రూ. 5లక్షలు, పాతవంగల్లులో సైడ్‌డ్రైన్స్ కొరకు రూ. 5 లక్షలు, నార్త్‌రాజుపాలెం ఆర్‌ఓ ప్లాంట్‌కు రూ.7లక్షలు, నాయుడుపాలెంలో సిసిరోడ్డు కొరకు రూ.26లక్షలు ఇవ్వటం జరిగింది తెలిపారు. అదేవిధంగా రామన్న పాలెంగ్రామ పంచాయితీలోని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి గ్రాంట్ నుంచి ముస్లీం బెరల్ గ్రౌండ్ కపౌండ్ వాల్‌కి రూ.3 లక్షలు, కర్నూల్ ఎంపి సంజీవ్‌కుమార్ గ్రాంట్ నుంచి కొత్తూరు బెరల్ గ్రౌండ్ కపౌండ్ వాల్‌కి రూ.3లక్షలు ఇచ్చారాని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం నిజంగా ఒక్క శుభపరినామం అన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారు మాత్రమే లబ్ధి పొందేరాని, అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థిలో ఉండేవారని పేర్కొన్నారు. ఎన్నికలలో మాత్రమే పార్టీలు చూడాలని, అధికారంలో ఉన్నపుడు పార్టీలకు అతీతంగా పని చేయాలని జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా రాష్ట్రం అంతట సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన మహానేత అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ పేదరికాని నిర్మూలన చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు నడిపిస్తున్నారని వారు తెలిపారు. గతం ప్రతి సంక్షేమ పథకం నాయకులు చేతిలో ఉండేవని వారు కనుసైగలో మాత్రమే ఇచ్చేవారని తెలియజేశారు మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, గాల్యోతి, సరోజనమ్మ, రామన్నపాలెం సర్పంచ్ కాకి దనమ్మ, కాకిశ్రీనివాసులు, కాకి సుమన్ తహసీల్దారు రమాదేవి,ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, హౌసింగ్ ఎఇ. సురేష్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రమేష్, ఎపిఎం రుక్మిణి, ఎంఇఒ వసంతకుమారి, ఎఓ లక్ష్మీ, ఆర్ఐ మల్లికార్జున్, స్థానిక నాయకులు రామిరెడ్డి రజేష్ రెడ్డి, దేవిరెడ్డి సాయిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా సరస్వతి పూజ



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న సరస్వతి విగ్రహానికి శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులంతా నూరుశాతం ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల రామనాధమ్మ, ఎడ్యుకేషనల్ అకాడమీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ ఎస్. నరసింహులురెడ్డి, తహసీల్దార్ పద్మజ, ఈవోపీఆర్డీ కల్పన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, జేబీఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపాల్, వార్డు సభ్యులు అనూప్‌రెడ్డి, మండల వైసీపీ ఎస్టీ సెల్ అధ్య క్షులు కె. ప్రసాద్, జగదీష్, సాయియశ్వంత్‌రెడ్డి, శ్రీనివా సులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## పురస్కారాలు పొందిన విద్యార్థులు



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 500 పైగా మార్కులు సాధించిన 18 మంది విద్యార్థినులకు 2 లక్షలమేర నగదు పురస్కారాలను మెమెంటో, ప్రశంసాపత్రాలను ప్రజాప్రతినిధుల ద్వారా అందజేశారు. యూటీఎస్ అఖిల (567) , బి. శ్రీజ (556), పి. సుజిని(556), ఎస్ సహర్ష(556), డి.సౌమ్య(555), డి.లీలా అనూష(545), ఎస్కే దిల్షాద్(535), జి. గౌసియా(534), ఏ. దివ్య(528), బి. ప్రహిత(523), కె. లక్ష్మీ(520), ఎన్ నవ్యశ్రీ(519), ఎస్కే ముక్తియార్ (506) విద్యార్థినులందరికీ రామనాధమ్మ చారిటీ ఫౌండేషన్‌తో పాటు ఉప ఎంపీపీ నరసింహులురెడ్డి, ఉపాధ్యాయురాళ్లు కె. భారతి, కె. అనురాధ, ఎన్ మల్లికార్జున, ఎస్ రంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తిలు తమ సొంత నిధులు వెచ్చించి విద్యార్థినులకు నగదు అందజేయడం పట్ల తల్లిదండ్రులతో పాటు విద్యార్థుల్లో కూఆ హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి.

## కలెక్టర్‌ను కలిసిన రామ్‌కుమార్‌రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త** రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబును కలిశారు. కండలేరు రిజర్వాయర్‌కు సంబంధించిన దామూరు మత్స్యకార సహకార సొసైటీ సభ్యులు తనకు అందజేసిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు చూపిన ఆయన అక్కడి మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. మూడున్నర సంవత్సరం క్రితం ఎంపికైన దామూరు మత్స్యకార సహకార సొసైటీకి మరో ఒకటిన్నర సంవత్సరం కాలపరిమితి వున్నప్పటికీ స్థానిక నేతలు వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని...చేపలమాఫియాతో చేతులు కలిపి యానాదులను ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్‌కు వివరించిన రామ్‌కుమార్‌రెడ్డి నిరుపేదలయిన మత్స్యకారులను ఆదుకోవాలన్నారు.

## సచివాలయ నిర్మాణ పనులు పరిశీలన



**సైదాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగణం రాజుపాళెం గ్రామంలోని సచివాలయ నిర్మాణ పనులను జెడ్పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కార్తీక్‌రాజును కోరడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

## నారాయణలో ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు



**నెల్లూరు,ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక గోమతి నగర్‌లోని నాయాయణ సిబిఎస్‌ఈ పాఠశాలలో ఏజిఎం రవివర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు భారత ఎన్నికలనియామావళిపై అవగాహన సదస్సు, నమూన ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబిఎం మాట్లాడుతు నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ అని అన్నారు. విద్యార్థులకు చిన్నతనంనుండే ఎన్నికలపై అవగాహన కల్పించటం అవసరమన్నారు. మంచి నాయకులను ఓట్ల ద్వారా ప్రజలే ఎన్నుకోవాలని, విద్యార్థిదశ నుండే పిల్లలకు అవగాహన కల్పించటం ద్వారా ఉత్తమ నాయకత్వలక్షణాలు ఉన్న వారు చట్టసభలకు ఎంపిక కావటం జరుగుతుందన్నారు. దీని ప్రభావం దేశ అభివృద్ధిపై కూడా పడుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట సుధీర్ మాట్లాడుతు తమ విద్యార్థులకు చదువుతోపాటూ సేవా కార్యక్రమాలు, క్రీడలు, సమాజహిత కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఇందులోభాగంగా నేడు విద్యార్థులు ఎన్నికల కోడ్, విత్‌డ్రా, నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రాధాన్యతపై అవగామన కల్పించామన్నారు. అలాగే తాము నిర్వహించిన నమూనా ఎన్నికలు నిజమైన సార్వత్రిక ఎన్నికలను తీసి పోని విధంగా జరిపామన్నారు. ఇందుకోసం కృషిచేసిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఏఓ ఆదిశేషయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆహారం అందజేసిన డాక్టర్ ఉమాచంద్ దంపతులు



**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ ఉమాచంద్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వంద మంది పేదలకు డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ మాధురిలు శుక్రవారం బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కాలేరిగుంట ప్రాంతంలోని పేదలకు ఈ ప్యాకెట్లను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ దామా మధుసూదన్‌రావు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చిన డాక్టర్ ఉమాచంద్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

**రక్తదాన శిబిరం...** డాక్టర్ ఉమాచంద్ వైద్యశాలలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాచంద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమాన మన్నారు. అత్యవసర పరిస్థితులలో దాతలు ఇచ్చిన రక్తం ఎంతో మంది ప్రాణాల్ని నిలబెడుతుందన్నారు. రక్తదాన ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తెరిగి రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి, ఆరికట్ల సుధాకర్‌రావు, వైద్య సిబ్బంది, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి



**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త** స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర చాలా గొప్పదని అయితే ఆర్ఎ స్ఎస్,బిజెపిలు వక్రీకరిస్తున్నాయని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.మోహన్‌రావు తెలిపారు. కావలి సిపియం కార్యాలయంలో స్వాతంత్ర ఉద్యమ చరిత్రపై శుక్రవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొనిమాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటానికి తూట్లు పొడిచి బ్రిటీష్ పాలనను ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌లు బలపర్చాయన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన కుండా మేమే వారసులమని ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రచారం చేసుకోవడం దేశ ప్రజలను మోసగించ డమే నన్నారు. బ్రిటీష్ పరిపాలనను బలపర్చిన సావర్కర్, గాంధీని చంపిన గాడ్సేలను స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వారుగా వీరు చిత్రీకరించడం వక్రీకరించడమేనన్నారు. జాతీయ జెండా ముసుగులో బిజెపి అ జెండాను తీసుకొస్తుందని, ప్రమాదకర విధానాలతో ముందుకు వస్తుందని ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని పిలు పునిచ్చారు. స్వతంత్ర పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య, సుర్జిత్‌సింగ్, జ్యోతిబసు, బసవపున్నయ్య, గోపాల నంబూద్రిపాల్, మల్లు స్వరాజ్యం తదితరులు జైలు జీవితం గడి పారన్నారు. వీరితోపాటు మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, ముజహర్ అహ్మద్, అజీత్‌మహాని, ఖాన్ అబ్దుల్, గఫర్‌ఖాన్ వంటి వారు ఈ దేశం కోసం పోరాడారన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీ య జెండాలు ఎగురవేయాలని పిలు పునిచ్చారు. సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, పెంచల నరసింహం, సిపియం నాయకులు పాల్గొన్నారు.

## అమ్రిత్ మహోత్సవ్ పై విద్యార్థులకు అవగాహన



**నెల్లూరు,ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య** నారాయణ గ్రూప్స్ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి నారాయణ శుక్రవారం నగరంలోని స్థానికి ఏసీనగర్ లోని నారాయణ పాఠశాలను సందర్శించారు. అజాదీకా అమ్రిత్ మహోత్సవాల్లో భాగంగా ఆయన విద్యార్థులతో మమేకమై త్రివర్ణ పతాకం, స్వాతంత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతు ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో నేడు మనం స్వాతంత్రాన్ని సంపాదించి స్వేచ్ఛవాయువులను పీల్చగలుగుతున్నామన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూరైన సందర్భంగా ప్రధాని నరేంద్ర మెదీ పిలుపుమేరకు ఆజాదీకా అమ్రిత్ మహోత్సవాన్ని నిర్వహిచంటం జరుగుతుందన్నారు. దేశప్రజలు అందరూ వారి ఇండ్లపై జాతీయజెండాను 15వరకు ఎగురవేసి త్యాగజీవులకు నివాళులు అర్పించాలని కోరారు. సోషల్ మీడియాలో డిపీలను జాతీయ జెండాలు ఎండేలా చూసుకోవాలని కోరారు. నారాయణ గ్రూప్స్ జిఎం విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో జనసేన నాయకుల ప్రత్యేక పూజలు



**నెల్లూరు,ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య, టౌన్** సర్వమత సమ్మేళ్లనానికి ప్రతీకగా నిర్వహిస్తున్న బారాషాహీద్ రోట్టెలపండులో జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టిసుజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్‌లు పాలుపంచుకున్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్దనలను నిర్వహించిన అనం తరం స్వర్ణాలచెరువులో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని రొట్టెను పట్టుకున్నారు. అలాగే భక్తులలో మమేకపై అక్కడ వారికి ఏర్పాటుచేసిన సౌకర్యాలు, ఏర్పాట్ల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. వైకాపా పాలనలో ప్రజలు నరకాన్ని చవిచూస్తున్నారన్నారు. అవగామన లేని, పాలనను అందిస్తు, అనవసరపు సంక్షేమాన్ని పంపిణీ చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు. నూతన పన్ను చట్టాలతో సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం నిత్యావసరాల ధరలు అదుపుచేయటంలో తీవ్రంగా విఫలం చెందిందన్నారు. దీనిని నివారించి రాష్ట్రాన్ని అభివృద్ది బాటలో నడిపించ గల సత్తా తమ అధినేతకే ఉందని స్పష్టంచేశారు. రానున్న ఎన్నికల్లో తమపార్టీని ఆందరూ ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ యాదవ్, హర్ష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.